ప్రజాశక్తి

శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 5 శ్రీ సత్యసాయి

29న 'రాజ్యం-విప్లవం' నేటి సమకాలీనతపై సదస్సు

హాజరు కానున్న ప్రొఫెసర్ వికె.రామచంద్రన్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీన సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం అశోక్‌నగర్‌లోని అలేఖ్య ఫంక్షన్ హాల్లో సదస్సు నిర్వహిస్తున్నారు. 'రాజ్యం-విప్లవం' నేటి సమకాలీనత అన్న అంశంపై నిర్వహించే సదస్సుకు ముఖ్య వక్తగా కేరళ ప్రభుత్వ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వికె.రామచంద్రన్ హాజరుకానున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యే సదస్సులో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ కోరింది.

పెరిగిన ప్రత్యామ్నాయ సాగు

◆ సబ్సిడీ విత్తనంపై ఆసక్తి కరువు ◆ ముగియనున్న ఖరీఫ్ సీజన్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాలో ఈ ఏడాది ప్రత్యామ్నాయ పంటలే దిక్కయ్యాయి. సకాలంలో వర్షాలు పడకపోవడంతో ప్రధాన పంట వేరుశనగ సాగు నామామాత్రంగానే అయ్యింది. సాధారణ సాగులో 55 శాతంలోపే వేరుశనగ పంట సాగైంది. ప్రయత్నాయ పంటలు కొన్ని 400 శాతానికిపైగా పెరిగాయి. ప్రభుత్వమిచ్చిన సడ్సిడీ ప్రత్యామ్నాయ విత్తనాలపై రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు.

89 శాతం సాగు

ఈ ఏడాది ఖరీఫ్‌లో 3,46,732 హెక్టార్లు సాగవుతుందని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. అయితే ఖరీఫ్ సాగు అత్యధికం వర్షాధారమే కావడంతోపాటు సాగుకు కీలకమైన జులై నెలలో 61 శాతం వర్షపాతం లోటుంది. దీంతో ప్రధాన పంట వేరుశనగ ఆశించినంత సాగవలేదు. వేరుశనగ సాధారణ సాగు ఖరీఫ్‌లో 1,97,884 హెక్టార్లు అనుకుటంటే విత్తనం పడింది కేవలం 1,08,104 హెక్టార్లు మాత్రమే కంది పంట సాధారణ సాగు 37,367 హెక్టార్లు అయితే సాగైంది 100454 హెక్టార్లు. సాధారణం కంటే 269 శాతం అధికంగా అయింది. ఇక కొర్ర పంట రికార్డు స్థాయిలో సాగైంది. సాధారణ సాగు 2001 హెక్టార్లు అయితే ఈసారి 8827 హెక్టార్లు సాగైంది. అంటే సాధారణం కంటే 441 శాతం అధికంగా కొర్ర పంట సాగైంది. సజ్జ పంట సాధారణ సాగు 1610 హెక్టార్లకుగానూ 3229 హెక్టార్లు సాగైంది. సాధారణం కంటే 201 శాతం అధికంగా అయింది. ప్రధాన పంటల్లో ఈసారి వరి సాగు బాగా పెరిగింది. సాధారణ సాగు జిల్లాలో 18,299 హెక్టార్లకుగానూ 20,789 హెక్టార్లు అయింది. సాధారణం కంటే 114 శాతం అధిక మైంది. పత్తి పంట సాధారణం కంటే తక్కువే అయింది. ఇలా ఈసారి ప్రత్యామ్నాయ పంటల సాగు పెరిగాయి.

ప్రత్యామ్నాయ విత్తనాలు పోలేదు

సీజన్‌లో వర్షాలు సరిగా లేకపోవడంతో ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీని ప్రారంభించింది. అనువైన సమయంలో పంపిణీ ప్రారంభం అవలేదు. దీంతో రైతులు బయటే వీటిని కొనుగోలు చేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వం ఈ ఏడాది 27,907 క్వింటాళ్లు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం ద్వారా ఇప్పటి వరకు జరిగిన ప్రత్యామ్నాయ విత్తనాల అమ్మకాలు చూస్తే కేవలం 4984 క్వింటాళు మాత్రమే. నాలుగో వంతు మాత్రమే సబ్సిడీ విత్తనాలను రైతులు తీసుకున్నారు. ఇక ఈ వారంలో ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ ప్రారంభం కానుంది. దీంతో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కూడా పూర్తవనుంది.

పవర్, జెట్‌లూమ్స్‌తో చేనేత రంగం కనుమరుగు

◆ చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెఆర్ సిల్క్స్ కర్మాగారం వద్ద నిరసన
◆ నాయకుల అరెస్టు, విడుదల
◆ హ్యాండ్లూమ్స్‌ను నిర్వీర్యం చేస్తే ప్రతిఘటిస్తాం

జెఆర్ సిల్క్స్ కర్మాగారం వద్ద ఆందోళన చేస్తున్న చేనేత కార్మిక సంఘాల నాయకులు, చేనేత కార్మికులు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్, బత్తలపల్లి

కొందరి వ్యక్తిగత లాభార్జనతో పవర్‌లూమ్స్, జెట్‌లూమ్స్‌ను నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసి చేనేత రంగాన్ని కనుమరుగు చేసే కుట్రలు చేస్తున్నారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్యని సిపిఎం, సిపిఐ, చేనేత కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం, బత్తలపల్లి ప్రధాన రహదారి వేల్పుమడుగు క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన జెఆర్ సిల్క్స్ కర్మాగారం వద్ద చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిరసన తెలిపారు. హ్యాండ్‌లూమ్ వ్యవస్థను దెబ్బతీసేలా ఉన్న జెఆర్ సిల్క్స్ కర్మాగారాన్ని మూసి వేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాన గేటు వద్ద కార్మికులతో కలిసి బైటాయించి ఆందోళన చేపట్టారు. ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని చేనేత కార్మిక సంఘం నాయకులను బలవంతంగా అరెస్టు చేసి బత్తలపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిల్లలమర్రి బాలకృష్ణ, నాగేశ్వరరావు, కార్యదర్శులు దుర్గారావు, మాధవస్వామి మాట్లాడుతూ ధర్మవరం పట్టు చీరలకు దేశావ్యాప్తంగా పేరుందని, అలాంటి చేనేతను నామరూపాలు లేకుండా చేసే ప్రయత్నం పవర్‌లూమ్స్, జెట్‌లూమ్స్ ద్వారా జరుగుతోందన్నారు. జెఆర్ సిల్క్స్‌లో దాదాపు 200 జెట్ స్పీడ్ మగ్గాలు వేసి స్థానిక చేనేత పరిశ్రమను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులకు ఉపాధి చూపకుండా బీహారీలతో పనులు చేయిస్తున్నారని తెలిపారు. జెఆర్ సిల్క్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అడ్డదారుల్లో ప్రసన్నం చేసుకుని సబ్సిడీపై తక్కువ ధరకే యంత్రాలను కొనుగోలు చేసి లాభాలు గడిస్తున్నారన్నారు. 11 రకాల చేనేత రిజర్వేషన్ చట్టాన్ని పూర్తిగా విస్మరించి పవర్‌లూమ్స్, జెట్‌లూమ్స్‌లో చీరలు తయారు చేస్తున్నారని చెప్పారు. ఇది చేనేత కార్మికుల కడుపు కొట్టడమే అన్నారు. జెట్ మరమగ్గాల వల్ల నిజమైన చేనేతలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారన్నారు. దీనిపై ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు తక్షణం స్పందించి జెఆర్ సిల్క్స్ కర్మాగారాన్ని మూసివేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ జెఆర్ సిల్క్స్ స్థానికుడు అయినా సొంతూరి కార్మికుల పొట్టకొట్టేలా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వాలు పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీలు ఇస్తూ, సామాన్య కార్మికులను విస్మరిస్తోందన్నారు. సాధారణ చేనేత కార్మికులకు అన్యాయం చేసే ఇలాంటి చర్యలను సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలా లక్ష్మినారాయణ, రైతు సంఘం నాయకులు మారుతి, సిఐటియు జిల్లా కార్యదర్శి జెవి.రమణ, ఎస్‌హెచ్.బాషా, ఎల్.ఆదినారాయణ, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న జి.ఓబులు

హామీ ఇచ్చి మాట తప్పుతారా..?

◆ వేతనాలు ఇవ్వకుంటే మళ్లీ సమ్మెలోకి వెళ్తాం
◆ తాగునీటి సరఫరా కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమ్మె సందర్భంగా వేతనాల మంజూరుపై ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమించాం, అయినా ఇప్పటికీ వేతనాలు ఇవ్వకపోవడం సరికాదని సిఐటియు నాయకులు విమర్శించారు. ఉమ్మడి అనంతరం జిల్లాలో శ్రీసత్యసాయి, శ్రీరామ్ రెడ్డి తాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు చెల్లింపు, సమ్మె కాలపు హామీల అమలుపై గురువారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు మాట్లాడుతూ తాగునీటి సరఫరా కార్మికుల సమ్మె సందర్భంగా వేతనాల మంజూరు, ఇతర సమస్యలు పరిష్కరిస్తామన్న హామీ మేరకు ఆందోళన విరమించామన్నారు. ఇంతవరకు వేతనాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. సత్యసాయి తాగునీటి కార్మికులకు మూడు నెలల వేతనాలు చెల్లించారని, శ్రీరామ్ రెడ్డి కార్మికులకు మాత్రం ఒక్క నెల వేతనాలు కూడా చెల్లించలేదన్నారు. చెల్లించిన వేతనాలను కూడా తాగునీ వాటర్ బేస్ విధానంతో ఇస్తామని చెప్పడం మోసం చేయడమే అన్నారు. ఈ విధానం వల్ల కార్మికులకు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. మోటార్ రిపేర్‌కి వస్తే 20 రోజులు నెలలు తరబడి మరమ్మతులు చేయని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి సమయంలో ఈ విధానం అమలు చేస్తే ఇస్తున్న అరకొర వేతనం కూడా చేతికందని పరిస్థితి ఉంటుందన్నారు. పాత విధానంలోనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు. పూర్తి స్థాయిలో వేతనాలు మంజూరు చేయకుంటే కార్మికులు మళ్లీ సమ్మెలోకి వెళ్లే ఆలోచన చేస్తున్నారని తెలిపారు. స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.ఎర్రిస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాము, కోశాధికారి స్వామి, ఉపాధ్యక్షులు నరేష్, సత్యసాయి కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు, కోశాధికారి ఎం.శ్రీనివాసులు పాల్గొన్నారు.

'ఎఇపిఎస్' మెసేజ్‌తో రూ.10వేలు కాజేత

ప్రజాశక్తి రొద్దం

ఎఇపిఎస్ బయోమెట్రిక్ అనే మెసేజ్ వచ్చి పదివేల రూపాయలు తన కెనరా బ్యాంక్ ఖాతా నందు కట్ అయినట్లు బాధితురాలు వాపోయింది. మండలంలోని ఆర్. మరవపల్లికి చెందిన చిటిమి సరళ అనే మహిళ సెల్ ఫోన్‌కు బుధవారం రాత్రి 8.05 నిమిషాల సమయంలో ఎఇపిఎస్ బయోమెట్రిక్ అనే మెసేజ్ వచ్చి పదివేల రూపాయలు డెబిట్ అయినట్లు చూపింది. దీంతో 25వేల రూపాయలు ఉన్న డబ్బులున్న తన ఖాతాలో 15వేల రూపాయలు చూపించడంతో గురువారం ఉదయం రొద్దం కెనరా బ్యాంకుకు వెళ్లి మేనేజర్‌ని సంప్రదించారు. దీంతో వారు పరిశీలించి కెనరా బ్యాంక్ హెడ్ ఆఫీస్ కు పంపుతామని, పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయాలని చెప్పారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

బాధితుడిని ఆదుకోండి

ప్రజాశక్తి - మడకశిర

15 ఏళ్లుగా రక్తహీనతతో బాధపడుతున్న బాధితుడు శివరాజ్‌ను ఆదుకోవాలని అతని కుటుంబ సభ్యులు కోరుతురన్నారు. నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలం బసవనపల్లి గ్రామానికి చెందిన శివరాజు 14 ఏళ్లుగా రక్తహీనతతో బాధపడుతున్నాడు. ఆయనకు ప్రతి నెల రక్తం ఎక్కించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శివరాజు భార్య జయలక్ష్మి, సోదరుడు తిరుమల గౌడ్ తెలిపారు. శివరాజు తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు. ఈయన ప్రతినెలా నాలుగు యూనిట్లు రక్తం ఎక్కించుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటు ఉంటే ఉచితంగా రక్తం ఎక్కించుకుంటారని లేనిపక్షంలో ప్రయివేటు ఆసుపత్రిలో వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని శివరాజు భార్య జయలక్ష్మి వాపోతోంది. తనకు ఓ కొడుకు, కూతురు ఉన్నారని ఈనేపథ్యంలో జీవనం సాగించడం తీవ్ర దుర్భరంగా ఉందని వాపోయారు. పూర్తి చికిత్స నిర్వహించాలంటే దాదాపు రూ. 40 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆ స్తోమత తమకు లేదని చెప్పింది. ప్రతినెల 4 యూనిట్ల రక్తం ఎక్కించడానికి దాదాపు ఇప్పటికే నూ.15 లక్షల వరకు ఖర్చు అయిందని వాపోయారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మానవతా దృక్పథంతో స్పందించి తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో క్లెయిమ్ సెటిల్మెంట్, రోడ్డు భద్రత కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్‌తో పాటు అదనపు ఎస్పీ శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులలో ప్రధాన కూడళ్లలో డాబాలు, రెస్టారెంట్లు ఉన్న చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పెనుకొండలో ట్రామా కేర్ బిల్డింగ్ లో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలన్నారు. మద్యం తాగి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తరచూ జరిగే ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఒక కమిటీ ద్వారా గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.. ప్రమాదాలపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు తగిన అవగాహన కార్యక్రమాల నిర్వహణకు పాఠశాల కళాశాల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కదిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ఎ అధికారి భరత్, డిఎంహెచ్ఒ మంజువాణి, డిఇఒ మీనాక్షి, డిపిటిఒ మధుసూదన్, ఆర్అండ్‌బి ఎస్ఇ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

హిందూపురం వాసికి అవార్డు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణానికి చెందిన నరహరి సద్గురు ఆశ్రమానికి సంబంధించిన ప్రొఫెసర్ యాదాటి నరహరికి ఎం విశ్వేశ్వరయ్య రాష్ట్ర అవార్డు వరించింది. అవార్డును గురువారం బెంగళూరు నగరంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కళాశాలలో కర్నాటక సిఎం సిద్ధరామయ్య చేతుల మీదుగా నరహరి అందుకున్నారు. హిందూపూరం వాసి యాదాటి నరహరి కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. యాదాటి నరహరి నిష్పక్షపాతంగా వేలాదిమంది విద్యార్థులకు మంచి నైపుణ్యత గల విద్యా బోధన చేసి వారి ఉన్నతికి ఎంతగానో దోహదపడ్డారు. ఇతని విద్యా సేవలను గుర్తించిన కర్నాటక ప్రభుత్వం ఎంవిశ్వేశ్వరయ్య రాష్ట్ర అవార్డు(ప్రశంస పత్రం) అందించి ఘనంగా సన్మానించింది. అవార్డు అందుకున్న యాదాటి నరహరికి హిందూపురం పట్టణవాసులు అభినందనలు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత హి సేవ

ప్రజాశక్తి గోరంట్ల

పట్టణంలో ఎస్వీవీఎం డిగ్రీ, శ్రీకృష్ణదేవరాయల జూనియర్ కళాశాలలో గురువారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాలలో ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పిఒలు ఆజాద్, రఘునాథ్ రెడ్డి, బాలమోహన్, అధ్యాపకులు శ్వేతా లక్ష్మి, రిజ్వానాతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

'శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర' చిత్రీకరణ

వివరాలు వెల్లడిస్తున్న రచయిత, నిర్మాత, దర్శకులు వెంకట నరసింహారాజు

ప్రజాశక్తి-పెనుకొండ

కుల మతాలు అన్నీ ఒకటే అని చాటి చెప్పే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్రను వివరించే సినిమాను రాయలసీమలో చిత్రీకరిస్తున్నామని రచయిత, నిర్మాత, దర్శకులు వెంకట నరసింహారాజు తెలిపారు. గురువారం పట్టణంలోని శ్రీ బాబయ్య స్వామి దర్గాను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వార్థ రాజకీయాల కోసం కొందరు హిందూ ముస్లింలను విభజిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అన్ని కులాలు ఒకటేనని చాటి చెప్పిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జీవితచరిత్రను సినిమాగా తీయదలచుకున్నట్లు చెప్పారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్రపై సినిమా తీశారని ఆయన తీసిన సన్నివేశాలు కాకుండా ఇతర సన్నివేశాలను తీసుకొని సినిమా చిత్రీకరిస్తున్నామని వివరించారు. శ్రీ వెంకట లక్ష్మి నరసింహ ప్రొడక్షన్ బ్యానర్ పై సినిమా నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ సినిమాలో వీరబ్రహ్మేంద్రస్వామిగా సుమన్, గోవిందమ్మగా ఇంద్రజ నటిస్తున్నారని మిగిలిన నటుల పేర్లను త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు. ఈ సినిమా మొత్తం రాయలసీమలోనే చిత్రీకరిస్తామన్నారు. సినిమా చిత్రీకరణ కోసం లొకేషన్లను పరిశీలించేందుకు పెనుకొండకు వచ్చామన్నారు. 75 రోజుల్లో సినిమా పూర్తి చేసి విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, సివిల్ ఇంజనీర్ షేక్ బాబా ఫక్రోద్దీన్, జనసేన మహిళా నాయకురాలు శ్రీదేవి, సయ్యద్, అంజన రెడ్డి, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్. రాజు

ప్రజాశక్తి - చెన్నేకొత్తపల్లి

తమ ప్రభుత్వం వంద రోజుల్లో ఏం చేసిందో ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి చెబుతామని.. అంతే ధైర్యంతో వైసీపీ నాయకులు ప్రజల్లోకి వెళ్లగలరా అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రశ్నించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె స్థానిక టీడీపీ నాయకులతో కలసి గురువారం మండల కేంద్రంలో పర్యటించారు. వంద రోజుల్లో చేపట్టిన సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : మండలంలోని నాగవన పల్లిలో గురువారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. అమరాపురం మండలంలో వక్క మార్కెట్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేశామని త్వరలో ప్రాసెసింగ్ యూనిట్, మార్కెట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పీటీసీ నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, కార్యదర్శి జయరామప్ప, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ సర్పంచి విశ్వనాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జైకుమార్, మంజునాథ్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : రాష్ట్రంలో అనేక సంక్షోభాలు నెలకొన్న ఎక్కడ సంక్షేమం ఆగకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీలో హనుమాన్ సర్కిల్‌లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటే నెరవేర్చుతున్నామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆనందంగా ఉండడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెన్నకేశవులు, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, రత్నప్ప చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్లు బెస్త చలపతి, పిసి గంగన్న, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్, సామకోటి ఆదినారాయణ, ఊరు వాకిలి సురేష్ నాయుడు, పలువురు కౌన్సిలర్లు, మహిళలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం సంక్షేమం బాటలో పయనిస్తుందనిరాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ అన్నారు. తాడిమర్రి మండలంలో గురువారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రకాలుగా వెనుకబడిందని విమర్శిఃచారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక నిధులను ఆయన దుర్వినియోగం చేశారన్నారు. కేతిరెడ్డి నిర్మించిన గుర్రాలకోటను బద్దలుకొడతామని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని నాయకులను కోరారు. మండలంలోని పిన్నదరి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిలకం మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి డైరక్టర్ కాటమయ్య, ఆర్డీవోతో పాటు కూటమి నాయకులు కోటి సూర్యప్రకాష్ బాబు, కూచి రాము, భూషణ తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మండలంలోని చిన్నపల్లి గ్రామంలో గురువారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులు, కూటమి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నూరు రోజుల పాలన గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి సెక్రటరీ అరుణ, సచివాల ఇంజనీరింగ్ అధికారి హరిబాబు, కూటమి నాయకులు కన్నప్ప, సీతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి

ప్రజాశక్తి - కొత్తచెరువు

ఉద్యమ నేత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తచెరువులోని బీసీ కాలనీలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బావనపల్లి శివప్ప, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, నియోజకవర్గ అధ్యక్షులు గంగాధర్, ఉపాధ్యక్షులు ఓబులేసు, మహిళా కన్వీనర్ రాధమ్మ, భారతి, సాయి లీల, మౌనిక, జ్యోతి, లక్ష్మి, తులసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తనకల్లు

మండల పరిధిలోని బొంతలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ఐ గోపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోక్సో, ఇతర చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని తక్షణమే గుర్తించే విధంగా వారి ప్రవర్తనను పసిగట్టేలా బాలికలకు అవగాహన కల్పించారు. బాలికల తల్లిదండ్రులు బాలికల ప్రవర్తనలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనించి జాగ్రత్త పడాలన్నారు. అనుమానించే విధంగా ఉంటే 112 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

అంగన్వాడీల వేతనాల నుండి వంద రూపాయలు చొప్పున తీసుకుని రాష్ట్రంలోని వరద బాధితులకు అందజేయాలని అంగన్వాడీ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు తమ లేఖను యూనియన్ అధ్యక్షురాలు శ్రీదేవి, కమిటీ సభ్యులు ఐసిడిఎస్ పీడీకి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల వరద బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. వారి సహాయార్థం తమవంతుగా ఈ సాయం చేస్తున్నామన్నారు.

ఆర్ఐగా మున్వర్‌బాషా

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

ఒడిసి ఆర్ఐగా మున్వర్‌భాష గురువారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా గాండ్లపెంటలో నుంచి ఆయన ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు తీసుకున్న ఆర్ఐకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ నాగేంద్ర కదిరి సివిల్ సప్లై ఆర్ఐ గా బదిలీ అయ్యారు.

జిల్లా స్థాయి పోటీలకు గురుకులం విద్యార్థులు

ప్రజాశక్తి - బత్తలపల్లి

జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు మహాత్మా జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాల (రేగాటిపల్లి) విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ దేవరకొండ మాధవి పేర్కొన్నారు. గురువారం బత్తలపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ధర్మవరంలో నియోజకవర్గ స్థాయిలో జరిగిన అండర్ 17 ఖోఖో లో తమ పాఠశాలకు చెందిన అభిషేక్, విష్ణు,వరుణ్, అండర్ -14 ఖోఖోలో పవన్, వరుణ్,ఫణీంద్ర, అండర్ - 17 వాలీబాల్ లో వంశీ, విష్ణు, కిరణ్, అండర్ -17 కబడ్డీలో విష్ణు, వరుణ్, అజయ్, అండర్ - 14 కబడ్డీలో గౌతమ్, హరి ప్రతిభ కనపర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.

సెల్‌టవర్లను వినియోగంలోకి తీసుకురావాలి

ప్రజాశక్తి - గాండ్లపెంట

బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల వినియోగంలోకి తీసుకురావాలని మండల పరిధిలోని గరుగుతండా, తుమ్మలబైలు తండా, తురకవాండ్లపల్లి వాసులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గిరిజన తండాలు మారుమూల ఉండటంతో సెల్ టవర్ లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. రెండు బిఎస్ఎన్ఎల్ టవర్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని అధికారులు వాటిని వినియోగం లోకి అధికారులు తీసుకురాలేదని వాపోయారు. వడం లేదని పూర్తి అయిన ఆరు నెలలు అయిన అధికారులు నెట్‌వర్క్‌లేక ఇబ్బందుల్లో పడుతున్నామని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బిఎస్ఎన్ఎల్ టవర్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

సబ్ రిజిస్ట్రార్‌గా నరసింహమూర్తి

ప్రజాశక్తి - మడకశిర

నరసింహమూర్తి

మడకశిర సబ్ రిజిస్ట్రార్‌గా నరసింహ మూర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న భాగ్యలక్ష్మి హిందూపురానికి బదిలీ అయ్యారు. అనంతపురంలో పనిచేస్తున్న నరసింహమూర్తి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

In The Court of The Senior Civil Judge, Dharmavaramu

I.A.No:119/2024 in O.S.No:76/2015

Between:
S.Pullamma and others ...Petitioners/Plaintiffs
And
M/s Bharathi Builders Rep.by its Managing Partner Kolli Picchi Reddy and others
...Responats/Defendants

Notice to Respondant/Proposed Partie No:40

R40: Nagalakshmi W/o Venkata Linga Reddy, Agriculturist Marrimakulapalli Village, Tadimarri Mandal,

పై నెంబరు కేసులో రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం 30/09/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
P.LAKSHMINARAYANA, Advocate, Dharmavaram. Cell:9948106576

చెట్ల పెంపకంతోనే మనుగడ

ప్రజాశక్తి - అమరాపురం

చెట్ల పెంపకంతోనే మానవాళి మనుగడ సాధ్యమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వనమ్మ ప్లాంటేషన్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని మద్దనకుంట గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే హాజరై చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు రఘు యాదవ్, మాజీ ఎంపీటీసీ రవిప్రకాష్, మాజీ సర్పంచ్ శకునప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ రంగారెడ్డి, నాయకులు యుగంధరప్ప, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే తదితరులు

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్

మెప్మా ఆర్పీలకు కనీస వేతనం అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - పెనుకొండ టౌన్

మెప్మా ఆర్పీలకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. గురువారం నగర పంచాయతీ లో పనిచేస్తున్న మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ హాజరైన ఈ సమావేశంలో ఆర్పీల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నారాయణ, అధ్యక్షులుగా లక్ష్మీదేవి, కార్యదర్శిగా సునీతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మహిళా సంఘాల నిర్వహణలో కీలకంగా పనిచేస్తున్న ఆర్పీలకు కనీస వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినా వీరి తలరాతలు మారలేదన్నారు. గొడ్డు చాకిరీ చేస్తున్న వీరికి కనీస వేతనం అమలు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్‌షాక్‌తో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

పట్టణంలోని శారదానగర్‌లో గురువారం జరిగిన ప్రమాదంలో విద్యుత్‌షాక్‌తో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. శారద నగర్ లో గల బాబాయ్య ఇంటి పై భాగాన బేల్దారి పని ఉండగా, ఆ పని నిమిత్తం బాబాయ్య కొలతలు తీసుకోవడానికి ఇంటి పైకి వెళ్ళాడు. ఆ సమయంలో ఇంటి పైన వున్న మెయిన్ లైన్ వైరు తగిలి విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. అది గమనించిన భార్గవ్ అనే భవన నిర్మాణ కూలీ బాబాయ్యను కాపాడే ప్రయత్నంలో భార్గవ్ కూడా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వీరిని స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్సచేయించి మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి...

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం రూరల్ పరిధిలోని పోతుకుంట గ్రామం వద్ద జరిగిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ధర్మవరం నుండి మామిళ్ళపల్లి వైపు వేగంగా వెళుతున్న ఆటో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న స్కార్పియో వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో స్కార్పియో రోడ్డు పక్కన వున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో ఆటోలో వున్న యశ్వంత్ కుమార్ రెడ్డి, అఖిలానందరెడ్డి, జనార్దన్ గాయపడ్డారు. క్షతగాత్రులను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యకోసం అనంతపురం తరలించారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

జిల్లా స్థాయి పోటీలకు 'బ్లూమూన్' విద్యార్థులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్రస్థాయి 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలకు బ్లూమున్ విద్యాసంస్థల విద్యార్థులు పలువురు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నిర్వహించిన క్రీడలలో బ్లూమూన్ పాఠశాల నుండి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను బ్లూమున విద్యాసంస్థల అధినేత మంచి శివ శంకర్ అభినందించారు. ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉత్తమ చదువుతోపాటు క్రీడలలో రాణించడం అభినందనీయం అన్నారు. అండర్ -14 ఖో-ఖో బాలికల విభాగంలో హర్షిత, నవ్యత. బాలుర విభాగంలో రోహిత్ అండర్ -17 ఖో-ఖో బాలికల విభాగంలో చి.ఎల్.ఎస్ దీక్షిత రెడ్డి. శ్రీజ రెడ్డి, బాలుర విభాగంలో వెంకట సాయి అండర్-14 కబడ్డీ బాలికల విభాగంలో పావని, బాలుర విభాగంలో భాను, రేవంత్ 0-11 కబడ్డీ బాలికల విభాగంలో సమీర రెడ్డి ఎంపికయ్యారని పాఠశాలలో విద్యతో పాటు క్రీడలలో కూడా రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి . అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే విధంగా క్రీడాకారులను తయారు చేస్తున్నామని విద్యాసంస్థల అధినేత శ్రీ మంచి శివ శంకర్ గారు తెలియజేశారు. విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సురేంద్ర రెడ్డి ఇంచార్జ్ సి. మాధవ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయుల జి రామంజల రెడ్డి - డానియల్ మరియు అధ్యాపకుల సిబ్బంది పాల్గొన్నారు

ప్రతిభా విద్యార్థులతో పాఠశాల ప్రతినిధులు

ప్రశ్నాపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

జెవివి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి - మడకశిర రూరల్

మండల పరిధిలో పాపసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు నాగరాజు, హరిప్రసాద్, వెంకటేశ, వాణి, కైరూంబీ తదితరులు పాల్గొన్నారు.

మృతిచెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న సమయంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈమేరకు వారు గురువారం స్థానిక ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇచ్చారు. సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘం నాయకుడు నాగార్జున మాట్లాడుతూ మున్సిపాలిటీలో కార్మికులుగా పనిచేసే ఐదుగురు కార్మికులు మృతిచెందారని అన్నారు. వారి కుటుంబాలు వేరే ఆధారం లేక రోడ్డున పడ్డాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పెద్దన్న, రామయ్య, ఓబులేసు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సమస్యను విన్నవిస్తున్న కార్మికసంఘం నాయకులు

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ఎక్స్‌అఫీషియో సభ్యురాలిగా సంతకం చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

మున్సిపాలిటీని పాలకవర్గ సభ్యులు, అధికారులు జవాబుదారీగా పనిచేసి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి మున్సిపాలిటీ ఎక్స్ అఫీషియో సభ్యురాలుగా ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమిష్టిగా పనిచేసి పుట్టపర్తి మున్సిపాలిటీ రూపురేఖలు మార్చడానికి కృషి చేద్దామన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి తగిన ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ 23న సత్యసాయి 99వ జన్మదిన వేడుకలు జరుగుతాయని భక్తులకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. సభ్యులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దశలవారీగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, టిడిపి కౌన్సిలర్లు రత్నప్ప చౌదరి, సాయి లీల, వెంకట రమణమ్మ, జయప్ప, లక్ష్మీనరసమ్మ, లక్ష్మణరావు, మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సోలార్ పవర్ గ్రిడ్ ఏర్పాటుతో ఉపయోగం

ప్రజాశక్తి-హిందూపురం

అవకాశం ఉన్నా ప్రతి ఒక్కరు సోలార్ పవర్ గ్రిడ్‌ను వారి నివాస గృహాలల వద్ద ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులో ఆదా చేసుకోవాడానికి అవకాశం ఉందని డిఇఇ భూపతి అన్నారు. పట్టణంలోని పాండురంగ నగర్ కు చెందిన బి. ప్రతిభ ఓబలేశు వారి నివాసం వద్ద 4 కిలోవాట్ల సామర్థ్యం గల సన్ మిత్ర-సన్ టెక్ సోలార్ సిస్టమ్‌ను అమర్చారు. దీనిని గురువారం విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. అనంతరం 25 సంవత్సరాల పాటు విద్యుత్ కొనుగోలు చేస్తు ఒప్పంద పత్రాన్ని డిఈఈ భూపతి వారికి అందించారు. ఈ సందర్భంగా డిఇఇ మాట్లాడుతు సబ్సిడీ పథకం ద్వారా నివాసాల వద్ద సోలార్ సిస్టంలను ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులో దాదాపు 90శాతం వరకు ఆదా కావడానికి అవకాశం ఉందన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ నాగన్న, స్థానిక నోడల్ ఆఫీసర్ అబ్దుల్ రహీం, ఎఇలు విష్ణు, లక్ష్మీకాంత్ రెడ్డి, ఇంజనీర్లు, అధికారులు, సన్ మిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఒప్పంద పత్రం అందిస్తున్న డీఈఈ భూపతి

విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రతి విద్యార్థి చదువుతో పాటు సేవాభావాన్ని అలవరుచుకోవాలని దీనికోసమే ఎన్ఎస్ఎస్‌ను కళాశాలలో ప్రారంభించినట్లు ఎన్ఎస్‌పిఆర్ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో నూతనంగా ఎన్ఎస్ఎస్ కోసం ఎంపిక చేసిన విద్యార్థినులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీధర్, యశోదారాణి, పార్వతి, ఐక్యూఏ సి కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రంగనాయకులు, కళాశాల సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్

చదువుతో పాటు క్రీడలూ అవసరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చెన్నేకొత్తపల్లి

ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు కూడా చాలా అవసరమనిరాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని పరిటాల రవీంద్ర మెమోరియల్ క్రీడా మైదానంలో జరుగుతున్న 68వ స్కూల్ గేమ్స్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి సంబంధించిన నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు జరుగుతున్నాయి. అండర్ -14, అండర్ -17 బాల బాలికల విభాగం పోటీలు చాలా ఉత్సాహంగా సాగాయి. ముందుగా ఎమ్మెల్యే సునీత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం పోటీలను తిలకించారు. క్రీడల కోసం అక్కడున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుంచే క్రీడా స్ఫూర్తి ఉండాలన్నారు. గతంలో విద్యార్థులు, క్రీడాకారుల కోసం పరిటాల రవీంద్ర పేరుతో ఇక్కడ క్రీడా మైదానం నిర్మించామన్నారు. అప్పట్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు.. వైసీపీ హయాంలో సరైన పర్యవేక్షణ లేక అధ్వాన్నంగా మార్చారన్నారు. ఈ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తోందని.. ఇక్కడ ఎలాంటి అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సునీత అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

శిశువుల మృతిపై ముగిసిన విచారణ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆగస్టులో ముగ్గురు శిశువులు మృతిచెందిన ఘటనపై రెండు రోజుల పాటు సాగిన విచారణ గురువారం ముగిసింది. వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణాధికారిగా తాడేపల్లికి చెందిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ (గైనాకాలజీ) డాక్టర్ స్వప్న సింధు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా శిశువుల మృతి విషయంలో బాధితులు, వైద్యులు, సిబ్బందితో ఆమె విడివిడిగా విచారణ చేశారు. అదే విధంగా ఆస్పత్రిలోని మాతాశిశు కేంద్రంలో ఆపరేషనర్ థియేటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా విచారణాధికారి డాక్టర్ స్వప్న సింధు మాట్లాడుతూ విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు. ఈ విచారణ ఎఓ నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం జూమాకులపల్లి వద్ద బుధవారం అర్ధరాత్రి క్షుద్రపూజలు జరిగాయనిసామాజిక మాధ్యమాల్లో వస్తున్న విడియోలపై డిఎస్పి స్పందించారు. ఈ విషయంపై గురువారం ఆయన మాట్లాడుతు సంఘటన స్థలానికి వెళ్లి సమగ్రంగా పరిశీలన చేశామన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మకూడదన్నారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామనిప్రజలు సైన్స్ నే నమ్మాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని అన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు బత్తలపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి - బత్తలపల్లి

ధర్మవరం పట్టణంలో జరిగిన నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో బత్తలపల్లి మండల విద్యార్థులు ప్రతిభ కనపర్చి జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు అర్హత సాధించారు.గురువారం ధర్మవరంలో నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు జరిగాయి.ఈ పోటీలలో బత్తలపల్లి విద్యార్థులు అండర్ 14 బాలుర విభాగంలో కబడ్డీ పోటీలలో విన్నర్స్ గాను, అండర్ 17 బాలుర కబడ్డీలో రన్నర్ గాను, అండర్ 14 బాలుర వాలీబాల్ రన్నర్‌గా నిలిచారు. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు అనంతపురంలో జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడీలు లక్ష్మి నారాయణ, రాజశేఖర్, లాల్ బాషా, జగదీష్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - కొత్తచెరువు

క్రీడా పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిఇటిలు రామకృష్ణ, వెంకటేశు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ స్థాయి అండర్ 14, అండర్ 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలను గురువారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించారు. నియోజకవర్గం నుండి 400 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు ప్రభాకర్, రామకృష్ణ, రమేష్, ఓబులేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూల్‌గేమ్స్‌లో రాళ్లపల్లి విద్యార్థుల ప్రతిభ

గుడిబండ : మడకశిర నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో గుడిబండ మండలం రాళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు ప్రతిభ కనపర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయులు భారతి తెలిపారు. రాళ్లపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వాలీబాల్ సీనియర్ విభాగంలో భార్గవి, వర్షిత, షాఫీర్, రాకేష్, జూనియర్ విభాగంలో అరుణ్, హర్షవర్ధన్, లక్ష్మీకాంత్, అజయ్ ప్రతిభ కనపర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిభా విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

అర్ధరాత్రి కరెంట్‌తో రైతులకు ఇక్కట్లు

ప్రజాశక్తి- చిలమత్తూరు

వ్యవసాయ మోటర్లకు అందించే విద్యుత్ సరఫరాకు ఓ సమయం అంటూ లేకపోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అర్ధరాత్రి కరెంట్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. గతంలో పగటి పూట ఇచ్చే విద్యుత్ ను ఇప్పుడు అర్ధరాత్రి సమయంలో ఇస్తుండటం అది కూడా 9 గంటలు కాకుండా 7 గంటల సమయం మాత్రమే ఇస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ కోసం కంటి మీద కునుకు లేకుండా రాత్రుళ్లు ఎదురు చూస్తున్న దుస్థితి నెలకొందంటున్నారు. గతంలో ఉదయం 6 గంటలకి లేదా 9 గంటలకు వ్యవసాయ బోర్లకు విద్యుత్ అందించేవారని ఇప్పుడు అర్ధరాత్రి 12 గంటలకి లేదా తెల్లవారు జామున 4 గంటలకి కరెంటు వస్తుందని చెబుతున్నారు. విద్యుత్ శాఖలో రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో తమ సమస్యను ఎవరికి మొరపెట్టుకోవాలో అర్థం కావటం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించి తమకు పగటి పూట కరెంటు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

గడువులోగా ఈకేవైసీ

బత్తలపల్లి : ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన పంటల నమోదు, ఈకేవైసీ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వైవి. సుబ్బారావు సూచించారు. గురువారం మండలంలోని మాల్యవంతంలోని రైతు సేవా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతుసేవా కేంద్రం అధికారులు ఈ పంట, ఈకేవైసీ పైన సమీక్ష నిర్వహించి శుక్రవారం లోపు ఈకేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని శ్రీ హనుమాన్ ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీచేశారు. ఎరువులు, పురుగు మందులను రైతుల అవసరం మేరకు మాత్రమే అమ్మేలా చూడాలని,ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఏడిఏ జి.కృష్ణయ్య, జిల్లా రిసోర్సు సెంటర్ ఏడిఏ విద్యావతి, వ్యవసాయ విస్తరణ అధికారి,రైతు సేవా కేంద్రం అధికారి, మాల్యవంతరం గ్రామ రైతులు పాల్గొన్నారు.

టిడిపి మండల కన్వీనర్ సోదరుడు మృతి

బత్తలపల్లి : టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి సోదరుడు రాజేంద్రప్రసాద్ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. మండలంలోని మాల్యవంతం గ్రామానికి చెందిన గోనుగుంట్ల రాజేంద్రప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల జయమ్మ కుటుంబానికి సమీప బంధువు. గురువారం మాల్యవంతం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈనేపథ్యంలో మృతుని కుటుంబాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. వీరితో పాటు జనసేన ధర్మవరం ఇన్‌ఛార్జి చిలకం మధుసూదన్ రెడ్డి, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గోనుగుంట్ల విజయ్ కుమార్, కురబ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు తదితరులు గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు.